# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

శనివారం 02 08 2025

సంపుటి 1 సంచిక 94

పేజీలు : 02

UDYAM / TS-09-0148996




## చరిత్రలో ఈ రోజు

**1861:** బెంగాలీ విద్యావేత్త, రసాయన శాస్త్రజ్ఞుడు ప్రఫుల్ల చంద్ర రాయ్ జననం (మ.1944).

**1870:** ప్రపంచంలో మొదటి భూగర్భ ట్యూబ్ రైల్వే, టవర్ సబ్‌వే, లండన్ లో ప్రారంభించారు.,.

**1878:** భారత స్వాతంత్ర్య సమర యోధుడు, భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జననం (మ.1963).(చిత్రంలో)



**1922:** టెలిఫోన్ ఆవిష్కర్త, స్కాటిష్‌కెనెడియన్ శాస్త్రవేత్త అలెగ్జాండర్ గ్రాహంబెల్ మరణం. (జ. 1847).

**1924:** స్త్రీవాద రచయిత్రి, హేతువాది, స్త్రీ స్వేచ్ఛ పత్రిక సంపాదకురాలు మల్లాది సుబ్బమ్మ జననం (మ. 2014).

# సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక

**దశ, న్యూఢిల్లీ:** ఉపరాష్ట్రపతి పదవిని భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. పదవి ఖాళీ అయితే వెంటనే భర్తీ చేయాలన్న నిబంధన ఉండటంతో ఉపరాష్ట్రపతి రాజీనామా అధికారికంగా ఆమోదం పొందిన వెంటనే సన్నాహాలు ప్రారంభించింది. ఓటర్ల జాబితాను రెడీచేసింది. లోక్ సభ, రాజ్యసభల్లో సభ్యులంతా ఓటు హక్కు కలిగి ఉంటారు. రాష్ట్రపతి ఎన్నికల్లో అయితే ఎమ్మెల్యేలు కూడా ఓటర్లుగా కూడా ఉంటారు. కానీ ఉపరాష్ట్రపతి పదవికి మాత్రం పార్లమెంట్ సభ్యులు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకుంటారు. ఏడో తేదీ నుంచి నామిషన్లు ప్రారంభమవుతాయి. 21వ తేదీ వరకూ నామినేషన్లు స్వీకరిస్తారు. పోలింగ్ అవసరం అయితే వచ్చే నెల తొమ్మిదో తేదీన నిర్వహిస్తారు. అదే రోజు కౌంటింగ్ నిర్వహిస్తారు.

## ఆర్య నగర్ బస్తీ సమస్యలు పరిష్కరిస్తాం : పద్మారావు గౌడ్

**తార్నాకదశ:** తార్నాక డివిజన్‌లోని ఆర్యనగర్ ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలు పరిష్కరిస్తామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తెలిపారు. అర్యనగర్ స్థానిక సంక్షేమ సంఘం ప్రతినిధులు గురువారం సితాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ తో సమావేశమై వివిధ సమస్యల పై వినతి పత్రాన్ని సమర్పించారు. పోలీసు గస్తీ పెంచాలని, సీ.సీ. కెమెరాలు ఏర్పాటు చేయాలనీ, రోడ్డు పునర్నిర్మాణాన్ని చేపట్టాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలనీ సంఘం నేతలు కుమార్ షాను, హరి కృష్ణ తదితరులు కోరారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేయించాలని కోరారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# ప్లాస్టిక్ వినియోగం బంద్?

- 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగులను నిషేదానికి సిద్ధం .
- ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి జీహెచ్ఎంసీ అధికారులు కీలక నిర్ణయం.
- జీహెచ్ఎంసీ అధికారులు కీలక అలర్ట్ ..



**దశ, హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో తగ్గించడానికి జీహెచ్ఎంసీ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు.త్వరలోనే నగరంలో ప్లాస్టిక్ బ్యాన్ నిర్ణయం అమల్లోకి రానుంది. దీనిలో భాగంగా 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగులను నిషేధించేందుకు రెడీ అవుతున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ పేరుతో ఈ కార్యక్రమం మొదలు కానుంది. అయితే కొన్ని ప్రత్యేక అవసరాలకు మినహాయింపులు ఉంటాయని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం..హైదరాబాద్ వాసులకు జీహెచ్ఎంసీ అధికారులు కీలక అలర్ట్ జారీ చేశారు. ఈ నిర్ణయం గనక పటిష్టంగా అమలు చేస్తే ఇక భాగ్యనగరంలో ప్లాస్టిక్ కనుమరుగయ్యే అవకాశం ఉంది అంటున్నారు. ఇందుకోసం అధికారులు హైదరాబాద్‌లో ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధించేందుకు రెడీ అవుతున్నారు. ఇదే జరిగితే.. త్వరలోనే రాజధాని నగరంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకం పూర్తిగా ఆగిపోనుంది. ఈ నిర్ణయాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు గాను ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేందుకు రెడీ అవుతుంది.దీనిలో భాగంగా భాగ్యనగరంలో త్వరలోనే 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగులను పూర్తిగా నిషేధించనున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ పేరుతో అతి త్వరలోనే ఈ కార్యక్రమం మొదలు కానుంది. గతంలో కూడా ఇలాంటి ప్రయత్నాలు జరిగాయి. కానీ, అవి సరిగ్గా అమలు కాలేదు. ఇప్పుడు దీన్ని పటిష్టంగా అమలు చేయడం కోసం జీహెచ్ఎంసీ ఏకంగా కొత్త చట్టాన్ని తీసుకురావడానికి రెడీ అవుతోంది. హైదరాబాద్ నగరంలో ప్లాస్టిక్‌ను పూర్తి స్థాయిలో నిషేధించాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. దీని కోసం 2007 నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ, ఇప్పటి వరకు అవి పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చలేదు. గతంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గాను.. రూ.5 వేల నుంచి రూ. లక్ష వరకు జరిమానా విధించేలా జీవోలు జారీ చేశారు. కానీ ఈ నిర్ణయాన్ని పటిష్టంగా అమలు చేయలేదు. అయితే ముందుగా జీహెచ్ఎంసీ పరిధిలో.. ప్లాస్టిక్ బ్యాన్‌ను కఠినంగా అమలు చేయాలని భావిస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడటం, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చట్టంలో మార్పులు చేయనున్నారు.అయితే కొన్ని ప్రత్యేక అవసరాలకు ఈ ప్లాస్టిక్

..మిగతా 2వ పేజీలో →




## రహదారుల పూర్తికి రూ. 280 కోట్లు మంజూరు

**యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**దశ, నల్గొండ:** ఈ డిసెంబర్ చివరి నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని అన్ని యూనిట్లను పూర్తిచేసి 2026 జనవరి నుండి పూర్తిస్థాయిలో విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి బట్టి విక్రమార్క తెలిపారు. ఇందుకుగాను నిర్దేశించిన క్యాలెండర్ ప్రకారం పని చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇదివరకే రూపొందించిన క్యాలెండర్ ను తూ.చా తప్పకుండా పాటించాలన్నారు. శుక్రవారం ఆయన రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అట్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి లతో కలిసి నల్గొండ జిల్లా, దామరచర్ల మండలం, వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన స్టేజ్ 1 లోని ఒకటవ యూనిట్ జాతికి అంకితం చేశారు. అంతేకాక 970 కోట్ల రూపాయలతో వై టి పి ఎస్ ఆవరణలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే వనమహోత్సవం కింద మొక్కలు నాటారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రహదారుల పూర్తికి 280 కోట్ల రూపాయలు మంజూరు చేయడమే కాక క్లియరెన్స్ ఇచ్చినట్లు తెలిపారు.

## జెన్నిఫర్ లార్సన్‌కు మంత్రి శ్రీధర్ ఆత్మీయ వీడ్కోలు

**దశ, హైదరాబాద్:** అమెరికా కాన్సుల్ జనరల్‌గా తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న జెన్నిఫర్ లార్సన్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు పలికారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ అమెరికా మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య, సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆమె అందించిన సహకారం, దార్శనికతకు రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ తెలంగాణ అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా సహకారం అందించాలని కోరారు. ఆమె తదుపరి ప్రయాణంలోనూ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాక్షించారు.



# 'రేషన్ కార్డు' పేదవాడి ఆత్మ గౌరవం

**బీఆర్ఎస్ పదేండ్లలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు : మంత్రి శ్రీధర్ బాబు**

**కర్మన్ ఘాట్ లో లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ .. హాజరైన మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, కార్పొరేటర్లు**



**దశ, ఎల్బీనగర్:** రేషన్ కార్డు పేదవాడి ఆత్మ గౌరవానికి ప్రతీక అని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి కడుపు నిండా తినడానికి రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం ఇస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో నూతన రేషన్ కార్డుల పంపిణీ మహోత్సవ కార్యక్రమాన్ని కర్మన్ ఘాట్ లోని కొత్త కాపు యాదవ రెడ్డి గార్డెన్స్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఇన్ చార్జి మంత్రి w శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, పేదల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి సుమారు రూ, 10వేల కోట్లు మంజూరు చేశామన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం, మెట్రో రైలు విస్తరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు ఇవ్వడం లేదని, దీనిపై తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఎంపీలు ప్రశ్నించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ, 8 లక్షల కోట్ల అప్పు చేసిందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దెబ్బ తీశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్ది, ప్రతి నెల రూ, 7 వేల కోట్ల అప్పులు చెల్లిస్తుంది తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. డీఎస్వో వనజాత మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లాలో కొత్తగా 21,887 రేషన్ కార్డుల జారీ చేశామని, 1,53,385 మంది కొత్తగా కుటుంబ సభ్యులు చేర్చారని, జిల్లాలో మొత్తం 5,78,558 రేషన్ కార్డులు ఉన్నట్లు, లబ్ధిదారుల సంఖ్య : 19,51,057 మంది రేషన్ లబ్ధిదారులు ఉన్నారని వివరించారు. జిల్లాలో అంత్యోదయ కార్డుల సంఖ్య 32,936, అంత్యోదయ లబ్ధిదారుల సంఖ్య : 89,949, మొత్తం ఆహార రేషన్ కార్డులు 5,45,622 ఉన్నట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లాకు ప్రతినెల 14,900 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యంభద్రత వస్తున్నాయని చెప్పారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో కొత్తగా (జీహెచ్ఎంసీ ఎల్బీనగర్, హయత్ నగర్ మండలం) 368 రేషన్ కార్డులు వచ్చాయని, మొత్తం 15218 మంది రేషన్ కార్డులో చేరారని తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, శాసనమండలి చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి, అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, సుజాత నాయక్, రావుల వెంకటేశ్వర్ రెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్లు వేణుగోపాల్, జానకి, డీఎస్ఓ వనజాత, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుజాత, మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## యాదాద్రికి పోటెత్తిన భక్తులు

**దశ, యాదాద్రి:** తెలంగాణ పవిత్ర పుణ్యక్షేత్రమైన యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు శ్రావణ శుక్రవారం స్వామి వారి జన్మ నక్షత్రము స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని భక్తులు స్వామివారి ఆలయానికి పోటెత్తడం జరిగింది ఉదయాన్నే నాలుగు గంటల నుండి స్వామివారిని ప్రసన్నం చేసుకునేందుకు గిరిప్రదక్షిణం చేపట్టారు అనంతరం స్వామి వారి ప్రధాన ఆలయంలో స్వామివారికి అమ్మవారికి శతకటాభిషేకం నిర్వహించడం జరిగింది..

## జలమండలి యూనియన్ల ఐక్యత చారిత్రకం: మహేష్ కుమార్ గౌడ్

**ఉద్యోగ, కార్మికుల సంక్షేమం కోసం కలసికట్టుగా పని చేయాలన్న టీపీసీసీ అధ్యక్షులు**



**దశ, హైదరాబాద్ :** దశాబ్దాలుగా కార్మికుల పక్షాన పోరాడుతున్న కాంగ్రెస్ అనుబంధ మూడు జలమండలి యూనియన్ ల ఐక్యత చారిత్రకం అని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఉద్యోగ, కార్మికుల సంక్షేమం మరియు కాంగ్రెస్ పార్టీ బలోపితానికి కలసికట్టుగా పని చేయాలనీ ఆయన కోరారు. కాంగ్రెస్ హైకమాండ్ పిలుపు మేరకు మధుయాష్కి గౌడ్ అధ్యక్షతన శుక్రవారం హైదర్ గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో శుక్రవారం కాంగ్రెస్ అనుబంధ సంఘాలు మూడు జలమండలి యూనియన్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్

..మిగతా 2వ పేజీలో →

దశ
నిజం.. నిర్భయంగా..

02
శనివారం
2-8-2025
WWW.DASHANEWS.COM



అమ్మ పేరుతో మొక్క నాటడం అనే కార్యక్రమం లో భాగంగా శుక్రవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ ఫేజ్ -2లో మొక్కలు నాటారు. ఏ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి ఇంచార్జి కడియం రామచంద్రయ్య , దండ శ్రీనివాస్ రెడ్డి , నందికొండ గీత రెడ్డి, రంగారెడ్డి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.
-(దశ, మన్సూరాబాద్ )

# నేడు పీజేటిఏయూ 55వ స్నాతకోత్సవం

**దశ, రంగారెడ్డి :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీజేటిఏయూ) 55వ స్నాతకోత్సవాన్ని ఆగస్టు 2వ తేదీ (శనివారం) నిర్వహించనున్నట్లు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. శుక్రవారం వర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయ కులపతి, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అధ్యక్షత వహించే ఈ స్నాతకోత్సవానికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ICAR) నూతన డైరెక్టర్ జనరల్, డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (DARE) కార్యదర్శి డాక్టర్ మంగీలాల్ జాట్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించనున్నట్లు వివరించారు. 2021 22 సంవత్సరాల మధ్య విద్యనభ్యసించిన సుమారు 830 మంది విద్యార్థులకు పట్టాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఇందులో 690 మంది యూజీ, 154 మంది పీజీ, పీహెచ్ డీ విద్యార్థులున్నారని, సుమారు 30 మందికి బంగారు పతకాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో 7 వ్యవసాయ కళాశాలలు, 1 కమ్యూనిటీ సైన్స్ కళాశాల, రెండు వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలు, 9 పాలిటెక్నిక్ లు, 15 పరిశోధన స్థానాలు ఉన్నాయన్నారు. అలాగే డాట్ సెంటర్లని కూడా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రాలుగా మార్చినట్లు జానయ్య వివరించారు. మీడియా సమావేశం అనంతరం రిజిస్ట్రార్ జీ ఈ పీహెచ్ విద్యాసాగర్ తో కలిసి జానయ్య ఆడిటోరియంలో స్నాతకోత్సవ ఏర్పాట్లని పరిశీలించారు.



# ఎల్లప్పుడూ పేదల పక్షాన సిపిఐ: ఆందోజు




**దశ, పెద్ద అంబర్ పేట:** ప్రజాస్వామ్యం లో ఏ పార్టీ అధికారం లో ఉన్న పేదల హక్కుల గొంతుక, ప్రశ్నించే పార్టీ సిపిఐ అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారీ అన్నారు, రావి నారాయణరెడ్డి కాలనీ పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల సమితి కౌన్సిల్ కార్యవర్గం సమావేశంలో హాజరైన రవీంద్ర చారీ, యాదిరెడ్డి లు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన పేదల బతుకులు మార్చుటకు, సంక్షేమ కార్యక్రమాలు సరిగ్గా అములు చేయాలనీ ప్రజల పక్షాన అనునిత్యం రోడ్డు ఎక్కిన ఎర్ర జెండా సిపిఐ అని గుర్తు చేశారు, రేవంత్ సర్కార్ చేస్తున్న అభివృద్ధి పనులు అభినందనీయం,పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, పెండింగ్ పెన్షన్ లు వెంటనే చెల్లించాలని ప్రభుత్వని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో నూతన మండల కార్యదర్శిగా అజ్మీర్ హరిసింగ్ నాయక్, సహాయ కార్య దర్శిగా కేతరాజు నర్సింహా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు నాయకులు తెలిపారు, ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొంతం మాధవ రెడ్డి, వేణుగోపాల్ చారీ, కాటి అరుణ, వట్టి నవనీత, తైలి మధు, మండలపార్టీ నాయకులు యేశాల నర్సింహా, దాసరి ప్రసాద్, ఆమనగంటి వెంకన్న, చిర్ర శేఖర్,నారాయణ రెడ్డి, పుల్లయ్య,రాజు గౌడ్, రాములు, రమేష్,చింత వెంకటేష్, ఈశ్వర్, సుజాత, మహేందర్,యాదగిరి మధు, నిరంజన్, బిచ్చు నాయక్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మనిషి మంచితనంతో ముందుకు పోవాలి

### జమాతే ఇస్లామి హింద్ షేఖ్ అబ్దుల్ బాసిత్

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** భూకంపాలు సునామీలు వరదల లాంటి పకృతి వైపరీత్యాలు మనిషి సాధించిన శాస్త్ర సాంకేతిక ప్రగతిని వెక్కిరిస్తూ మనిషి నిజ జీవితాన్ని గుర్తు చేస్తున్నాయని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం వారం సందర్భంగా కొత్తగూడెం కార్పోరేషన్ పరిధిలో ఉన్న మేధర బస్తీ లోని "మస్జిద్ ఎ వహీద్"లో ఆయన మాట్లాడుతూ సృష్టి జీవరాశుల్లో అత్యుత్తమ జీవి అయిన మనిషి తన నిజ జీవితాన్ని మరచి సృష్టి కర్తను ఆయన ఆదేశాలను ధిక్కరించి ధన సంపాదనే ధ్యేయంగా ఇష్టం వచ్చినట్లు ఆధర్మాలకు అన్యాయాలకు అక్రమాలకు పాలుపడంవల్ల అనేక అనర్థాలకు దారి తీస్తుందని అన్నారు.

## నో వర్క్ నో పే సర్కులర్ విడుదల చేయాలి

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** కాంట్రాక్ట్ కార్మికులపైన ఫైన్లు వేయవద్దని సింగ రేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియ న్ ఆధ్వర్యంలో శుక్రవారం జీఎం సివిల్ అధికారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్. సంజీవ్, కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా జూలై 9న సమ్మె పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు, మల్లికార్జున్, అంజయ్య, జే.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగం

మొదటి పేజీ తరువాయి

వినియోగ నిషేధం నుండి మినహాయింపులు ఉండవచ్చని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా ఎగుమతి కోసం ప్రత్యేక ప్లాస్టిక్ క్యారీబ్యాగ్స్ తయారు చేసేవారికి, పాలు, పాల ఉత్పత్తుల ప్యాకింగ్ కోసం వాడేది, సీల్డు చేసిన వస్తువుల ప్యాకేజీలు, నర్సరీల వంటి అవసరాలకు ప్లాస్టిక్ వినియోగాన్ని అనుమతించనున్నారు. హైదరాబాద్‌లో ప్లాస్టిక్ బ్యాన్ నిర్ణయం అమల్లోకి వస్తే నగరంలో చాలా సమస్యలు తగ్గుతాయని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అభిప్రాయపడ్డారు. ప్రధానంగా నాలాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు తగ్గి.. వరద సమస్యలు చాలా వరకు తగ్గుతాయని అంటున్నారు. అలానే ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా మినహాయింపులు ఉంటాయని కమిషనర్ తెలిపారు.

# ఆ ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేయాలి : శ్రీనివాస్ గౌడ్

**ఓయూ దశ:** గత ఎన్నికల్లో తప్పుడు అఫిడవిట్లు సమర్పించి ఎన్నికల కమిషన్ ను తప్పుదారి పట్టించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు, టీపీసీసీ కాంగ్రెస్ కమిటీ ప్రచార కమిటీ సభ్యులు కోట శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... మామ అల్లుళ్లు అయినటువంటి చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి 2023 ఎన్నికల్లో తప్పుడు అఫిడవిట్ దాఖలు చేశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి సుమారు రూ,200 కోట్ల విలువైన పోచంపల్లి, కండ్లకోయ , దూలపల్లి గ్రామాలలో తమకున్న 21 ఎకరాల భూమిని చూపించలేదని చెప్పారు. ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి దాదాపు రూ,100 కోట్లకు పైగా విలువైన రెండు ఎకరాల భూమిని అఫిడవిట్ లో చూపించలేదని వివరించారు. ఎలక్షన్ కమిషన్ ను తప్పుదారి పట్టించి, ప్రజలను మోసం చేసిన వీరిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు విషయంలో త్వరలోనే హైకోర్టును ఆశ్రయించినట్లు కోట శ్రీనివాస్ తెలిపారు. మల్లారెడ్డి అక్రమాల చిట్టా త్వరలోనే బహిర్గతం చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారికి ,రాష్ట్ర ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డికి కి పూర్తి ఆధారాలతో పిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి సమాచారం తీసుకున్నామని చెప్పారు. అక్రమంగాఅనుమతులు పొందిన మల్లా రెడ్డి కాలేజీ ల మీద ఇప్పటికే జే ఎన్ టీ యూ కి, హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ కి మరియు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్‌కి కూడా ఫిర్యాదు ఇవ్వడం జరిగింది దేవసేన మేడం యాక్షన్ తీసుకుంటాను అని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు .ఈ సమావేశంలో సతీష్, గణేష్, మిద్దె రాము, వెంకట్ ముదిరాజ్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



**దశ, మంచాల :** కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు శుక్రవారం రోజున ఆరుట్ల గ్రామంలో బేస్ మెంట్ వరకు నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లకు మొదటి విడత బిల్లుల పత్రాలను మరియు గ్రామంలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షకార్యదర్శులు రావుల భాషయ్య దాసరమోని రమేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా బుట్టి కృష్ణ కంబాలపల్లి బుగ్గరాములు మార లక్ష్మణ్ కోరే బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య మార సురేష్ అంతటి రాజుగౌడ్ వెదిరే రమణారెడ్డి పంబాల బుగ్గరాములు మాణిపాటి వెంకటేష్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి తలారి కృష్ణ ఎండి గాలేబ్ భాస్కర్ రైనా పాండాల శ్రీనివాస్ కావలి దర్శన్ చిందం ఐలయ్య ఆర్ల శ్రీకాంత్ రావుల నాగరాజు ఎండి అశ్రఫ్ మంకు ప్రవీణ్ విశ్వనాథ్ చారి సుంకరి దానయ్య మాణిపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు



**దశ రాజేంద్రనగర్:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ పెద్దలు అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం హైదర్ గూడ లో శుక్రవారం సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఆగస్టు 15వ తేదీన జాతీయ జెండా పండగ సందర్భంగా జండా కార్యక్రమానికి ఈసారి ఘనంగా నిర్వహించాలని జండా ఎగరవేయడానికి నూతనంగా దిమ్మ ఏర్పాటు చేసుకొని హైదర్ గూడ గ్రామ ప్రజలంతా కలిసి పార్టీలకతీతంగా నాయకులంతా కలసి ఓ గ్రంథాలయం కూడా ఏర్పాటు చేయడానికి అన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోలాన్ సుభాష్ రెడ్డి నారగూడెం మల్లారెడ్డి రామేశ్వరరావు, చిట్టి నరేందర్, కాశీ విశ్వనాథ్ గౌడ్,నరసింహ అశోక్ రమేష్ పెంటా రెడ్డి సుధాకర్,శేఖర్ రెడ్డి, బాల్ రెడ్డి, హరినాథ్,కొండవీటి హరినాథ్, కొమురయ్య, జయేంద్ర రెడ్డి, మేడం, మధుసూదన్, బాలసుబ్రమణ్యం, గ్రామానికి చెందిన నాయకులు యువకులు పాల్గొన్నారు.

# తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ సౌరభ్ శర్మ

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ సౌరభ్ శర్మ అన్నారు. శుక్రవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు2025 గోడపత్రికలను జిల్లా అదనపు కలెక్టర్ సౌరభ్ శర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సౌరభ్ శర్మ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లాలోని 11 ప్రాజెక్టుల పరిధిలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాధాన్యతపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఐదో తేదీన ఇంటింటికి వెళ్లి తల్లిపాల ప్రాధాన్యతపై ప్రచారం చేస్తారు. 6న చేతులను శుభ్రం చేసుకునే అంశంపై అవగాహన కల్పిస్తారు. ఏడోవ తేదిన స్వయం సహాయక సంఘాల సభ్యులు మెప్మా సెర్ప్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి బ్రెస్ట్ ఫీడింగ్ పై విస్తృత అవగాహన కల్పిస్తారు.





ఓయూ మానికేశ్వర్ నగర్ కు చెందిన దళిత సీనియర్ నాయకులు సరిగొమ్ముల సేనాధిపతి దళిత సేవా రత్న అవార్డును అందుకున్నారు. బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల 2025 వర్కింగ్ కమిటీ చైర్మన్ ఇటుక రాజు మాదిగ సేనాధిపతికి దళిత సేవారత్న అందజేశారు

దశ, ఓయూ



## సి.వి.వి.ఎస్.మూర్తికి ఆత్మీయ సన్మానం

సింగరేణి సంస్థ పర్సనల్ డిపార్ట్మెంట్ లో సుమారు 36 సంవత్సరాలపాటు పని చేసి ప్రస్తుతం పిఎం వింగ్ నందు పర్సనల్ మేనేజర్ గా పనిచేస్తూ శుక్రవారం పదవీ విరమణ పొందిన సి.వి.వి.ఎస్.మూర్తిని జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) రిక్రూట్మెంట్ బెనెడిట్ నికోలస్, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు అన్ని విభాగాల అధికారుల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్)లు కేసా నారాయణ రావు, కే.అజయ్ కుమార్, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, పి.వేణు గోపాల రావు, వైవిఎల్ వర ప్రసాద్, ఎస్.వేంకటేశ్వర రావు, బి.రాజ గోపాల్, డివైపిఎంలు, సీనియర్ పిఓ, పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు పర్సనల్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

దశ, భద్రాద్రి కొత్తగూడెం

## వంద రోజుల ప్రణాళిక వేగవంతం చేయాలి : శరత్ చంద్ర

**దశ రాజేంద్రనగర్:** పురపాలికలు జరిగే వంద రోజుల ప్రణాళిక వేగవంతం చేయాలని బండ్లగూడ జాగీర్ పురపాలక కమిషనర్ శరత్ చంద్ర తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి డి. చంద్రశేఖర్ రెడ్డి , డిప్యూటీ ఈ ఈ. యాదయ్య , ఎఈ ఈ. రాజ్ కుమార్, మేనేజర్. పర్వతాలు , ఆర్ ఓ. కే.శివకుమార్, పి.మహేశ్వర్ రావు, డీజీమ్ ఎచ్ ఎం డబ్ల్యూ ఈ ఎస్ వివిధ సెక్షన్ల అధికారులు, సూపర్ వైజర్ అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డ్ అధికారులు, డి ఈ ఓ లు, బి సి లు, డబ్ల్యూ యు ఐ, , శానిటరీ జవాన్లు పాల్గొన్నారు..

## జలమండలి యూనియన్ల ఐక్యత చారిత్రకం

మొదటి పేజీ తరువాయి

గౌరవ అధ్యక్షులు, టీ.పి.సి.సి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్, యూనియన్ అధ్యక్షులు సి. సతీష్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, హైదరాబాద్ వాటర్ వర్క్స్ అండ్ సేవరేజ్ కంగర్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి, ట్రేడ్ యూనియన్ సీనియర్ నాయకులు తెలంగాణ వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కల్లెం రాజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధు యాస్కి గౌడ్ మాట్లాడుతూ జలమండలి లో నిరంతరం ఉద్యోగుల సంక్షేమం కోసం పాటుపడుతున్న మూడు ముఖ్య కాంగ్రెస్ అనుబంధ యూనియన్లు, ముస్లిం ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్, బిసి అసోసియేషన్ ల మద్దతుతో రాబోయే యూనియన్ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐక్యంగా కలసికట్టుగా పోటీ చేయాలని నిర్ణయించడం, చారిత్రకం అన్నారు. ఈ సమావేశంలో కాంగర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామరాజు తోపాటు మూడు జలమండలి యూనియన్ల నేతలు అల్లి శ్రవాన్ కుమార్, బి.దేవేందర్, ఎం.రాజా, కె.ఆనంద్ రెడ్డి, రాములు ముదిరాజ్, వి.కృష్ణ, అశోక్, షేర్ బహదూర్, బి.మహేష్, మల్లేష్, ఎండీ. జాంగిర్, లింగామయ్య తదితరులు పాల్గొన్నారు.